

కెజిబివి పాఠశాలకు స్వర్ణాంధ్ర పురస్కారం

ప్రజాశక్తి – శంఖవరం

స్థానిక కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయానికి జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర పురస్కారం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కెజిబివి పాఠశాల కృషిని రాష్ట్రస్థాయి అధికారులు బృందం పరిశీలించి ఈ పురస్కారాన్ని అందించిందని పాఠశాల ప్రిన్సిపల్ బాలామణి అన్నారు. కలెక్టర్ షాన్‌మోహన్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ప్రిన్సిపల్ బాలామణి అందుకున్నారు.


అవార్డును అందుకుంటున్న ప్రిన్సిపల్ బాలామణి

వైద్య విద్య ప్రయివేటీకరణ తగదు

- పిపిపి విధానం రద్దుకు జెడ్‌పి తీర్మానం
- అధికార, ప్రతిపక్ష నాయకుల వాగ్వాదం
- వాకౌట్ చేసిన వైసిపి జెడ్‌పిటిసిలు

ప్రజాశక్తి – కాకినాడ

వైద్య విద్య ప్రయివేటీకరణ తగదని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం అభిప్రాయపడింది. వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రయివేట్ వ్యక్తులకు అప్పగింతను రద్దు చేయాలని జెడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ్యులు సమర్ధించడంతో ఆమోదం పొందింది. ఈ విషయంపై అధికార ప్రతిపక్ష పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రస్తుతం సాగులో ఉన్న ఖరీఫ్ పంటలకు యూరియా, నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని సమావేశం అధికారులను కోరింది.

ఉమ్మడి తూర్పు గోదావరి జెడ్‌పి సర్వసభ్య సమావేశం మంగళవారం స్థానిక జెడ్‌పి జిఎంసి బాలయోగి సమావేశ మందిరంలో ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంఎల్‌సిలు సోము వీర్రాజు, అనంత సత్య ఉదయ భాస్కర్, పేరాబత్తుల రాజశేఖరం, కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, రంపచోడవరం ఐటిడిఎ పిఒ బి.స్మరణ్‌రాజ్, తూర్పు గోదావరి జిల్లా డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి, అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఆర్‌ఒ కె.మాధవి, ఎంఎల్‌ఎలు జ్యోతుల నెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జెడ్‌పి సిఇఒ వివిఎస్.లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తొలుత సోమవారం అనారోగ్యంతో మరణించిన కరప ఎంపిడిఒ బి.కృష్ణగోపాల్ మృతికి సంతాపం తెలిపారు. అనంతరం జెడ్‌పి ఛైర్మన్ అజెండా చర్చను ప్రారంభిస్తుండగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేట్ సంస్థలకు అప్పగించడం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య, నిరుపేదలకు వైద్య సాయం దూరం అవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేయాలని సభ తీర్మానం చేయాలని వైసిపి జెడ్‌పిటిసిలు డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్ర శాసన సభ, శాసన మండలిలో చర్చ జరిగి ప్రభుత్వం వివరణ ఇచ్చిన దృష్ట్యా జెడ్‌పి సమావేశంలో చర్చ అవసరం లేదని కూటమి పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. దీనిపై వైసిపి ప్రజాప్రతినిధులు నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. జెడ్‌పి ఛైర్మన్ వేణుగోపాలరావు వారికి నచ్చజెప్పి సభకు తిరిగి ఆహ్వానించి వైద్య కళాశాలల అంశంపై చర్చకు అనుమతించారు. పిపిపి విధానం పేరుతో వైద్య కళాశాలలను ప్రయివేట్ సంస్థల పరం చేయడం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులో ఉండదని, ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు సీట్లు, ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు అమలు కావని వైసిపి ప్రజాప్రతినిధులు వ్యతిరేకత వ్యక్తం చేయగా, నిధుల కొరతను అధిగమించి మెరుగైన వైద్య విద్య, వైద్య సేవలను సత్వరం పేదలకు అందుబాటులోకి తెచ్చేందుకే పిపిపి విధానం అవసరమని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు సమర్ధించారు. ఈ దశలో వైద్య కళాశాలలను పిపిపి విధానంలో అప్పగింతను రద్దు చేయాలని జెడ్‌పి ఛైర్మన్ ప్రవేశపెట్టిన తీర్మానం మెజారిటీ సభ్యుల మద్దతుతో ఆమోదం పొందింది. అనంతరం అంజెండా అంశాల చర్చలో వ్యవసాయం, ఇరిగేషన్, గిరిజన సంక్షేమం, వైద్యం, ఉపాధి హామీ తదితర అంశాలపై సభ్యులు రైతులు, ప్రజల సమస్యల పరిష్కారంపై సర్వసభ్య సమావేశం విస్తృతంగా చర్చించింది. తొలుత వ్యవసాయ శాఖ సమీక్షలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రైతులు ఖరీఫ్ పంటలకు ఎదుర్కొంటున్న యూరియా కొరతపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన మూడేళ్లలో యూరియా సరఫరా, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న కొరతకు కారణాలపై అధికారులను వివరణ కోరారు. కాకినాడ జిల్లా వ్యవసాయ అధికారి విజయకుమార్ పరిస్థితిని సభ్యులకు వివరిస్తూ, 2023తో పోలిస్తే 2025 ఖరీఫ్‌లో 3 వేల మెట్రిక్ టన్నులు అధికంగా యూరియా పంపిణీ చేశారని, పాంక్ పర్టిజెన్ కారణంగా కొరత ఎదురవుతోందని తెలిపారు. ప్రస్తుతం యూరియా బఫర్ స్టాక్ ఉందని, రైతుల అవసరాలకు ఇబ్బంది లేదని ఆయన తెలిపారు. ఇరిగేషన్ అంశం చర్చలో ఈ ఖరీఫ్‌లో 4.79 లక్షల ఎకరాల్లో రైతులు పంటల సాగు చేపట్టగా, ఇప్పటి వరకూ 60 టిఎంసిల నీటిని సరఫరా చేశామని, ప్రస్తుతం గోదావరిలో చేరిన సర్‌ప్లస్ నీటిని 1300 క్యూసెక్కుల స్థాయిలో సరఫరా చేస్తున్నామని, సీలేరు జలాలను అగ్రిమెంట్ చేస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. గిరిజన సంక్షేమం అంశంపై చర్చలో గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు నెలల కొకసారి ఐటిడిఎ పాలక మండలి సమావేశాలు నిర్వహించాలని ఏజెన్సీ ప్రాంత జెడ్‌పిటిసిలు కోరారు. అందుకు ఐటిడిఎ పిఒ స్మరణ్‌రాజ్ అంగీకరించారు. వైద్య ఆరోగ్య సమీక్షలో ఇటీవల తుని ఏరియా ఆసుపత్రిలో ప్రసవించిన మహిళ మృతి చెందిన సంఘటనకు దారి తీసిన పరిస్థితులు, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపైన చర్యలు చేపట్టాలని తొండంగి జెడ్‌పిటిసి కోరారు. ఈ అంశంపై జిజిహెచ్ వైద్యులతో విచారణ జరిపిస్తున్నామని, బాధ్యులైన వారిపై తగిన చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.



జెడ్‌పి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి


కాకినాడ అర్బన్ రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

సమస్యల పరిష్కారం కోరుతూ ఆశాల ఆందోళన

పిహెచ్‌సి వైద్యుల పోరాటానికి యూనియన్ మద్దతు

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని పలు కేంద్రాల్లో ఆశ కార్యకర్తలు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అధికారులకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. తక్షణమే సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పిహెచ్‌సి వైద్యులు చేస్తున్న సమ్మెకు ఆశ కార్యకర్తలు మద్దతు పలికారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి – యంత్రాంగం

కాకినాడ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. మంగళవారం స్థానిక అర్బన్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆశ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఎం.భారతి, సహాయ కార్యదర్శి ఆర్.సత్యవతి మాట్లాడారు. ఆశా వర్కర్ల చేత రకరకాల సర్వేల పేరుతో అన్ని రకాల పనులు చేయించుకుంటున్నారని అన్నారు. కానీ కనీస వేతనం మాత్రం ఇవ్వడం లేదని విమర్శించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిహెచ్‌సి వైద్యులు తమ సమస్యలను పరిష్కరించాలని ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. వైద్యులు చేస్తున్న పోరాటానికి యూనియన్ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందన్నారు. సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ వి.జితేంద్రకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కోశాధికారి సిహెచ్.వేణి, అమ్ములు, పాప, మల్లేశ్వరి, ఎం.నాగలక్ష్మి, ఎస్.కుమారి, కల్యాణ, రోషిని, బి.రాణి, ధనకుమారి, సత్యవతి, ఊర్మిళ, తదితరులు పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** మండలంలోని పండూరు, తూరంగి పిహెచ్‌సిల వద్ద ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎం.బేబీ, కె.విమల మాట్లాడారు. ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పిహెచ్‌సి వైద్యులు చేస్తున్న ఆందోళనకు ఆశ వర్కర్లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ తోట్లపూడి రాజా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి, శారద, నాగలక్ష్మి, దేవి, సింహాద్రి, కె.విమల, రేష్మ, పార్వతి, నాగలక్ష్మి, భార్గవి తదితరులు పాల్గొన్నారు. **కరప** స్థానిక పిహెచ్‌సి వద్ద ఆశ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం మండల రెవెన్యూ కార్యాలయం వరకూ నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. అనంతరం డిటి, ఎంపిడిఒలకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.వెంకటలక్ష్మి, కె.సత్య, వై.అనంతలక్ష్మి, ఎ.నాగరత్నం, కెఎస్.లక్ష్మి, గంగభవాని, సాయిలక్ష్మి పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక మంగాయమ్మరావుపేటలోని యుపిహెచ్‌సి వద్ద ఆశ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. వైద్యులు విస్సరకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పద్మావతి, వరలక్ష్మి, కృష్ణవేణి, వరలక్ష్మి, భువనేశ్వరి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ధర్నా

ప్రజాశక్తి – కాజులూరు

గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. మంగళవారం మండలంలోని చేదువాడ పంచాయతీ వద్ద జరిగిన ఈ ధర్నాకు కుడిపూడి భూపక్షం అధ్యక్షత వహించారు. ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజశేఖర్, మండల కన్వీనర్ వల్లు రాజబాబు మాట్లాడారు. గత 2 రోజులుగా గ్రామంలో పర్యటించి పది రకాల సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. ఆయా సమస్యలను సర్పంచ్ గంజా సూరిబాబు, పంచాయతీ సెక్రెటరీకి తెలియచేసినట్లు చెప్పారు. తమ దృష్టికి వచ్చిన సమస్యల్లో పంచాయతీ పరిధిలో పరిష్కరించే వాటిని వారం రోజుల్లో పరిష్కరిస్తామని కార్యదర్శి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంకె సూర్యనారాయణ, గంజా అప్పారావు, దంగేటి శ్రీనివాసు, పిల్లి నాగేశ్వరరావు, గంజా కామేశ్వరి కె.లక్ష్మీశ్యామల, కె.లక్ష్మి, ఎస్.మంగ, కె.సత్యవతి పాల్గొన్నారు.


ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు రాజశేఖర్


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

సైన్స్ సంబరాలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి – గొల్లప్రోలు

ఈ నెల 18న నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాల టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయాలని ఎంఇఒ–2 బి.శివప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక మండల నాయకులతో కలిసి ఆయన చెకుముకి సైన్స్ సంబరాలు పోస్టర్‌ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలోని శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు చెకుముకి టెస్ట్ ఎంతో ఉపయోగ పడుతుం దన్నారు. చెకుముకి కన్వీనర్ అనిశెట్టి సీతారామరాజు మాట్లాడుతూ 6, 7, 8, 9, 10 తరగతి విద్యార్థులందరూ ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు అర్హులేనని అన్నారు. ఎక్కువ మంది విద్యార్థులు ఈ టెస్ట్‌లో పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల వివరాలను ఈనెల 10వ తేదీలోగా తెలియజేయాలని, వివరాలకు 9701879565 ఫోన్లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు దాడి పద్మనాభం, అధ్యక్షులు ఏలేటి నానిబాబు, హెచ్‌ఎం సిహెచ్.సూర్యప్రకాశ్ రెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఈశ్వరరావు జెవివి ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిజెఐపై దాడికి పలుచోట్ల నిరసనలు

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్‌పై మతోన్మాదుల దాడిని నిరసిస్తూ జిల్లాలోని పలు కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, ధర్నాలు జరిగాయి. సిపిఎం, ఇతర ప్రజాసంఘాలు, వివిధ బార్ అసోసియేషన్లు, న్యాయవాదులు సిజెఐపై జరిగిన దాడి భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఇటువంటి దాడులకు పాల్పడే మతోన్మాదులపట్ల కఠిన వైఖరిని తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి – యంత్రాంగం

కాకినాడ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్‌పై మతోన్మాదుల దాడికి నిరసనగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో వివిధ ప్రజాసంఘాల నేతలు ధర్నా చేశారు. మంగళవారం స్థానిక ఇంద్రపాలెం లాకుల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ ధర్నాలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ అయితాబత్తుల రామేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది మహ్మద్ జవహర్ అలీ, సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు, యునైటెడ్ ఎస్‌సి, ఎస్‌టి ఫోరం నాయకులు మోతా కృష్ణమూర్తి, భయ్యా రాజేంద్రకుమార్, బామ్ సెఫ్ నాయకులు కుమార్‌బాబు, ఆర్‌పిఐ జిల్లా అధ్యక్షుడు నడిపల్లి వసంతరావు, ఆర్‌సిపిఐ నాయకులు సతీష్, దళిత సత్తా నాయకులు బచ్చల కామేశ్వరరావు, జై భీం భారత్ పార్టీ నాయకులు ఏనుగుపల్లి కృష్ణ, బుద్ధ విహార్ కాశీరామారావు, అడ్వకేట్ కాళీ తదితరులు మాట్లాడారు. 2025 అక్టోబర్ 6వ తేదీ దేశ చరిత్రలో చీకటి రోజుగా నిలిచిపోతుందన్నారు. దేశంలో గత 11 సంవత్సరాలుగా అసహనం పెరిగిపోతుందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం దేశ రాజ్యాంగానికి విరుద్ధంగా ఉండడం వల్ల ఈ రకమైన చర్యలు జరుగుతున్నాయని విమర్శించారు. భారత రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య పునాదులను కాపాడుకోవడం నేటి పరిస్థితుల్లో ప్రతి భారతీయుడు కర్తవ్యమని తెలిపారు. దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్‌కిషోర్‌ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనే విశిష్టత కలిగిన భారతదేశంలో మనువాదానికి స్థానం లేదన్నారు. మానవత్వానిదే అంతిమ విజయం అని ప్రజలు నిరూపిస్తారన్నారు. ప్రజలంతా భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు, మత సామరస్యం కొరకు నిలబడాలని పిలుపునిచ్చారు. ధర్నాకి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధాంతపు కొండబాబు, యునైటెడ్ ఎస్‌సి, ఎస్‌టి ఫోరం నాయకులు టి.నూకరాజు, మౌర్య, కాశీ బాలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కెఎస్.శ్రీనివాస్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మోర్త రాజశేఖర్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్.రఘువులు, గుబ్బల ఆదినారాయణ, ఐఎఫ్‌టియు నాయకులు సాయికుమార్, లక్ష్మణ్, మల్లవరపు రాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.రాజ్‌కుమార్, నాయకులు మలక వెంకటరమణ, టి.రాజా, అనపర్తి ఏడుకొండలు, నాగాబత్తుల సూర్యనారాయణ, పాలిక రాజేంద్ర ప్రసాద్, పి..రామకష్ణ, ఐలు నాయకురాలు కె.నాగజ్యోతి, జన విజ్ఞాన వేదిక నాయకులు యు.సత్యనారాయణ, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు అయినాపురపు సూర్యనారాయణ, కొంకి రవి, కెవిపిఎస్ నాయకులు జి.సత్యానందం, అడ్వకేట్ వెంకట్, జన చైతన్య మండలి నాయకులు ఎన్.పెద్దిరాజు, దళిత సంఘాల నాయకులు పిల్లి రామారావు, బుద్ధ విహార్ నాయకులు పిఎస్ఆర్.ప్రసాద్, జయదేవ్, నేలపాటి ప్రసాద్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం. గంగాసూరిబాబు, బిఎస్‌పి నాయకులు వెంకట్, సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే సిజెఐపై దాడిని నిరసిస్తూ ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐఎల్‌ఎ) ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ నుంచి ఇంద్రపాలెం అంబేద్కర్ విగ్రహం వరకూ నిరసన ప్రదర్శన జరిగింది. జాయింట్ కలెక్టర్ రాహుల్‌మీనాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టి.పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులు కోలా శ్రీహరిరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎల్‌ఎ నాయకులు పిల్లి శ్రీనివాస్‌గౌడ్, న్యాయవాదులు జెవి.రమణ, సరోజ, దివ్యశ్రీ, మంగ శివరామకృష్ణ, కుంచే శ్రీహరి, వార రాజబాబు పాల్గొన్నారు. **పెద్దాపురం** సిజెఐ బిఆర్.గవాయ్‌పై దాడికి నిరసనగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమంలో సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు జోసుల కృష్ణబాబు, బళ్లమూడి సూర్యనారాయణ, ఎండి.ముక్తార్‌అలీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎండి.ఆశిక్‌అలీ, సయ్యద్ అబ్దుల్ ఖాదర్, ఎండి.రిజ్వాన్, సిఐటియు నాయకులు టిఎల్.పద్మ, సావిత్రి, నీలపల సూరిబాబు, శ్రీనివాస్, కృష్ణ, పాల్గొన్నారు. అలాగే న్యాయవాదులు విధులను బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తటవర్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన ప్రదర్శన చేపట్టారు. **సామర్లకోట** సిజెఐ బిఆర్.గవాయ్‌పై దాడిని మానవ హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ ఖండించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిజెఐపై దాడి అంటే భారత రాజ్యాంగంపై చేసిన దాడి అని అన్నారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి కుంచె నానిబాబు, కార్యవర్గ సభ్యులు జుత్తుక అప్పారావు పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** దేశంలో రాజ్యాంగాన్ని, పౌర హక్కులను రక్షించే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్‌పై దాడి అమానుషమని యువ న్యాయవాది పండు తిరగటి బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ దాడిని దేశంలో ప్రతి పౌరుడు ఖండించాలని అన్నారు. **తాళ్లరేవు** సిజెఐపై దాడికి నిరసనగా మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రజాసంఘాలు నిరసన వ్యక్తం చేశాయి. స్థానిక అంబేద్కర్ భవనం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ప్రదర్శన నిర్వహించారు. తహశీల్దార్ పితాని త్రినాధరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కన్నీడి వెంకటరమణ, కుసుమ శ్రీనివాస్, నాయకులు జక్కల ప్రసాదబాబు, పోతుల రత్నకుమారి, ప్రజా సంఘాల మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెంటపల్లి నూకరాజు, రేవు నాగేశ్వరరావు, కమిడి ఈశ్వరీబాయి, వల్లు రాజబాబు, అత్తిలి బాబూరావు, దడాల జగదీష్, ఎలిపే నాగేశ్వరరావు, దుప్పి అదృష్ట దీపుడు, బాబా, విప్పర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు. **పిఠాపురం** సిజెఐపై దాడిని నిరసిస్తూ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. రథాలపేటలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు, ట్రెజరర్ గౌతు రాజా, లైబ్రరీ సెక్రటరీ, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) జిల్లా ప్రధాన కార్యదర్శి గుదిమెళ్ళ శ్రీభాస్కరాచార్యులు, న్యాయవాదులు ఎస్‌ఎం.అలీ, కెఎస్‌ఆర్.భాస్కర్, కొంగు నూకరాజు, వేలంగి వెంకటేష్, ప్రజా సంఘాల నాయకులు ఎస్.నాగేశ్వరరావు, బాబురావు, జి సత్యనారాయణ, ఎం.నాగేశ్వరరావు పాల్గొన్నారు.


కాకినాడలో ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు


తాళ్లరేవులో మానవహారం నిర్వహిస్తున్న ప్రజా సంఘాలు



పెద్దాపురంలో ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

కార్టూ'నిజం'



ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీ ఆవిష్కరణ

ప్రజాశక్తి – కాకినాడ

మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీని మంగళవారం స్థానిక మెడికవర్ హాస్పిటల్స్ వైద్య బృందం ఆవిష్కరించింది. ఈ సందర్భంగా సర్జికల్ అంకలోజిస్ట్ డాక్టర్ ప్రషోబ్‌కుమార్ మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ మహిళ లలో అత్యధికంగా కనిపించే క్యాన్సర్లలో ఒకటిగా ఉందన్నారు. దేశంలో ప్రతి నాలుగు నిమిషాలకు ఒక మహిళకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ అవుతుందని తెలిపారు. ప్రతి 13 నిమిషాలకు ఒకరు మృతి చెందుతున్నారని వివరించారు. రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే వ్యాధిగ్రస్తులకు విజయవంతంగా చికిత్స చేయవ చ్చన్నారు. రేడియేషన్ అంకాలజిస్ట్ మాట్లాడుతూ డాక్టర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ రొమ్ములో గడ్డలు, చర్మం కఠినంగా మారడం, రొమ్ము ఆకారం లేదా పరిమాణం మారడం, యోని, చను మొనల నుంచి ద్రవాలు రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే క్యాన్సర్ వైద్య నిపుణులను సంప్రదించలన్నారు. మెడికవర్ హాస్పటల్స్ సెంటర్ హెడ్ శుభకరరావు మాట్లాడుతూ రొమ్ము కణజాలంలో మార్పుల వల్ల ఈ క్యాన్సర్ ఏర్పడుతుందన్నారు. కాబట్టి ప్రతి మహిళ నిర్దేశిత పరీక్షలు చేయించుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అక్టోబర్ నెలంతా మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీని ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.


ప్యాకేజీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపి ఉదయ్‌శ్రీనివాస్, ఎంఎల్‌ఎ చినరాజప్ప

మోడల్ నియోజకవర్గంగా పెద్దాపురం

ప్రజాశక్తి – సామర్లకోట

మోడల్ నియోజకవర్గంగా పెద్దాపురాన్ని అభివృద్ధి చేస్తామని ఎంపి తంగెళ్ళ ఉదయ్‌శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక బలుసులపేటలో నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణతో పాటు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పెద్దాపురం నియోజకవర్గాన్ని ఎంఎల్‌ఎ చినరాజప్ప వేగంగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని అన్నారు. ఎంఎల్‌ఎ చినరాజప్ప మాట్లాడుతూ అభివృద్ధికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వంలో ఎంపి ఉదయ్ శ్రీనివాస్, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు, మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, తహశీల్దార్ కె.చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, అడబాల కుమారస్వామి, బలుసు వాసు, సరోజ వాసు, కౌన్సిలర్ నేతల హరిబాబు, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ అందుగుల మణికుమారి, తదితరులు పాల్గొన్నారు.

నేడు పోస్టల్ శాఖ ఆధ్వర్యాన ప్రదర్శన

ప్రజాశక్తి – కాకినాడ

భారత తపాలా శాఖ ఆధ్వర్యాన బుధవారం జిల్లా స్థాయి ఫిలాటెలి ప్రదర్శన నిర్వహించనున్నట్లు పోస్టల్ సూపరింటెండెంట్ కె.కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి ఫిలాటెలి ప్రదర్శన ద్వారా దేశ సంస్కృతి, వారసత్వం, చరిత్ర, జంతుజాలం, ప్రకృతిపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖధికారి ఎస్.రామచంద్రరావు పాల్గొంటారని తెలిపారు.

బాణసంచా కేంద్రాల్లో తనిఖీలు

ప్రజాశక్తి – పెద్దాపురం

పట్టణ మండల పరిధిలో ఉన్న బాణసంచా తయారీ కేంద్రాల్లో అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా బాణసంచా సామాగ్రిని తయారు చేయాలని, భద్రతా ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో సిఐ విజయశంకర్, తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, ఎస్‌ఐ మౌనిక, అగ్నిమాపక అధికారి జగన్నాథం పాల్గొన్నారు.

బాధితునికి మంత్రి ఆర్థిక సాయం

ప్రజాశక్తి – కాజులూరు

తీవ్ర అనారోగ్యంతో మంచానికే పరిమితమైన బాధితునికి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థిక సాయం అందించారు. మండలంలోని తణుకువాడ గ్రామానికి చెందిన యల్లమిల్లి అప్పారావు అనారోగ్యంతో ఉన్నట్లు కూటమి నాయకులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందిస్తూ బాధితునికి రూ.20 వేల ఆర్థిక సాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు నారాయణమూర్తి, మేడిశెట్టి వీరవెంకటసత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు కోట తాతబ్బాయి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

హత్య కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 3న తునిలో జరిగిన హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్‌పి శ్రీహరిరాజు తెలిపారు. మంగళవారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఈ కేసు వివరాలను ఆయన వెల్లడించారు. తుని రైల్వే ఫ్లయ్ ఓవర్ కింద యువకుని మృతదేహం ఉన్నట్లు వచ్చిన సమాచారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. మృతదేహంపై గాయాలు ఉండటంతో హత్యగా నిర్ధారించి డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలతో దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కేసులో మృతుడు నర్సీపట్నం మడలం ఎరకన్నపాలెంకు చెందిన తనార అప్పలనాయుడు(37)గా గుర్తించామని తెలిపారు. మృతుని వద్ద ఉన్న సెల్‌ఫోన్, నగదు కోసం ఆశపడి చిత్తు కాగితాలు వేరుకునే ఇద్దరు బొడ్డు సురేష్, తర్రా ప్రసాద్ ఇనుప రాడ్డుతో తలపై కొట్టి హత్య చేసినట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఆయన తెలిపారు.

ఆలయ కమిటీ సభ్యులపై కేసు నమోదు

ప్రజాశక్తి - కోటనందూరు

మండలంలోని కెఇ.చిన్నిపాలెం గ్రామంలో విజయదశమి వేడుకల్లో అశ్లీల ప్రదర్శనలు నిర్వహించేలా ప్రోత్సహించిన ఆలయ కమిటీ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణమాచార్యులు తెలిపారు. విజయదశమి వేడుకల సందర్భంగా సోమవారం రాత్రి హిజ్రాలతో డాన్సుల ప్రదర్శన చేస్తున్నట్లు వచ్చిన సమాచారంతో దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో హిజ్రాలు పరారవగా టాటా మ్యాజిక్ వ్యాన్‌తోపాటు, డిజె బాక్సులను స్వాధీనం చేసుకుని ఆలయ కమిటీ సభ్యులు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

వాహనం ఢీకొని ఒకరికి గాయాలు

ప్రజాశక్తి - గోపాలపురం

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని గుడ్డిగూడెం శివారులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కామవరప ుకోటకు చెందిన పలివెల సురేష్ వ్యవసాయ కూలి పను లు చేస్తుంటారు. దసరా సందర్భంగా తన భార్యా పిల్లలను మండలంలోని కరగపాడులో ఉన్న అత్తగా రింటికి వచ్చారు. సోమవారం రాత్రి 9 గంటలు దాటిన తర్వాత సొంత ఊరు కామవరపుకోటకు బైకుపై బయల్దేరి వెళ్తుండగా గుడ్డిగూడెం శివారులో గుర్తు తెలీ ని వాహనం ఢీకొట్టింది. తలకు బలమైన రక్త గాయాలు కాగా వెంటనే అతనిని రాజమండ్రి సాయి హాస్పిటలకు తరలిచంగా పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపారు.

కాలువలోకి దూకిన బాలిక

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మోర్త గ్రామానికి చెందిన కొప్పుల పూజిత దమ్మెన్ను కాలువలోకి దూకిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. మండలంలోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. బాలిక కాలేజీ నుంచి సాయంత్రం ఇంటికి తిరిగి వెళుతూ దారిలో ఒకసారి బస్ ఆపమని కిందకు దిగి, పక్కనే ఉన్న కాలువలోకి దూకేసింది. ఉదయం యథావిధిగా కాలేజీకి వెళ్ళిన పూజిత సాయంత్రం తిరిగి వచ్చేటప్పుడు ఒక్కసారిగా కాలువలోకి దూకడం తోటి విద్యార్థులను దిగ్భ్రాంతికి గురి చేసింది. విద్యార్థిని పూజిత కోసం పోలీస్, రెవెన్యూ యంత్రాంగం గాలింపు చర్యలు చేపట్టారు. సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం పౌర సరఫరాల శాఖ అధికారులు అక్రమంగా తరలిస్తున్న 13 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఎంఎస్ఒ గులుగూరి బాపిరాజు తెలిపిన వివరాలివి. మంగళవారం తెల్లవారురుఝామున అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్నారని సమాచారం రావడంతో దాడులు చేశామన్నారు. కృష్ణా జిల్లా ఉయ్యూరు నుంచి కాకినాడ జిల్లా పిఠాపురం వెళుతున్న ఒక వ్యాన్‌లో 13,750 కేజీల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. బియ్యం విలువ రూ.6,32,500 ఉంటుందని, వ్యాన్‌ను సీజ్ చేసి బియ్యం యజమాని గొల్లప్రోలుకు చెందిన గారపాటి రాజు, వ్యాన్ డ్రైవర్ పిఠాపురం చెందిన కోరసిక విజయ్‌పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

బైకులు ఢీకొని ఇద్దరు మృతి

ప్రజాశక్తి - రాజానగరం

రెండు బైకులు ఎదురుగా అతి వేగంగా ఢీ కొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని నందరాడ శివారులో మంగళవారం చోటు చేసుకుంది. దీనిపై పోలీసులు తెలిపిన వివరాలివి.. రాజానగరం సుబ్బారావు కాలనీ చెందిన గుద్దిరెడ్డి సత్యనారాయణ (30) కోరుకొండ నుంచి బైకుపై ఇంటికి వస్తున్నాడు. కొవ్వూరుకు చెందిన మేర్ల శ్రీనివాస్(45) కోరుకొండ వైపు బైకుపై వెళుతున్నాడు. ఇద్దరూ వేగంగా వెళుతూ ఒకరికొకరు నందరాడ శివారులో ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు సత్యనారాయణకు జుట్టు కూలిగా పని చేస్తున్నారు. అతడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాలను రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు.

ప్రకృతి పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - కాకినాడ

ప్రకృతి పరిరక్షణపై విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించాలని అటవీ శాఖ జిల్లా అధికారి ఎన్.రామచంద్రరావు సూచించారు. మంగళవారం స్థానిక వివేకానంద పార్క్‌లో జాతీయ వన్యప్రాణి వారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులు ప్రకృతి సమతుల్యానికి జీవం పోసే భాగాలని అన్నారు. వాటిని కాపాడకపోతే మన భవిష్యత్తు సురక్షితం కాదన్నారు. పాఠశాల స్థాయిలోనే పర్యావరణం పట్ల చైతన్యం పెంచడం అత్యవసరమని, ప్రతి విద్యార్థి ఒక చెట్టు నాటడం, ఒక ప్రాణిని కాపాడే మనసు కలిగి ఉండడం అవసరమని సూచించారు. విద్యార్థులలో పర్యావరణ పరిరక్షణపై ఆసక్తి పెరగడం హర్షణీయమని అన్నారు. కోరంగి వన్యప్రాణి అభయారణ్య ఫారెస్ట్ రేంజర్ ఎస్-ఎస్ఆర్.వరప్రసాద్, ఎపి నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, శాఖా గ్రంథాలయ పరిపాలనాధికారి ఎం.శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యానాం వార్తలు



ర్యాలీలో పాల్గొన్న ఎంపి వైదిలింగం, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఓట్ చోర్‌పై కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి - యానాం

యానాం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్దాని దినేష్, నాయకుడు కాటంశెట్టి రామూర్తి ఆధ్వర్యంలో ఓట్ చోర్‌పై మంగళవారం క్యాండిల్ ర్యాలీతో నిరసన చేపట్టారు. ఈ ర్యాలీలో ఎంపి వి.వైదిలింగం, మాజీ మంత్రులు కందసామి, పెద్ద పెరుమాళ్, ఎంఎల్ఎ వైద్యనాథన్, మాజీ ఎంఎల్ఎ అనంతరామన్ పాల్గొన్నారు. తొలుత కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఆర్ఎఒ కార్యాలయం వరకూ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా గాజుల గార్డెన్లో జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. 2026లో పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విల్ల చిన్ని, ప్రసాద్‌రాజు, చెక్కల అరుణ్‌కుమార్, ఆదిమూర్తి, పైడికొండల రాజాబాబు పాల్గొన్నారు. అంతకుముందు ఎంపి వి.వైదిలింగం బృందం యానాంలో పర్యటించింది.

ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా గోపి

ప్రజాశక్తి - యానాం

యానాం పురపాలక ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షునిగా చెల్లి గోపీనాథ్ ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఉద్యోగుల సమావేశంలో చెల్లి గోపీనాథ్‌తోపాటు, ఉపాధ్యక్షులుగా వి.వీరకుమార్, గూటం రాంబాబు, కార్యదర్శిగా యనమదల రాంబాబు, ఉపకార్యదర్శిగా వి.తేజకిరణ్మయి, కోశాధికారిగా టి.రమాదేవిని ఎన్నుకున్నారు. సభ్యులుగా సంగాడి శ్రీనివాస్, అత్తిలి గోవిందరాజు, పి జయకష్ణ, పి.దుర్గారావు, పి.పాప ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రమేష్‌స్వామి

వృత్తి శిక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థులకు వృత్తి శిక్షణను అందించే లక్ష్యంతో ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృత్తి శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఉన్నతి ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ స్వామి తెలిపారు. మంగళవారం కాకినాడలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024లో శిక్షణా కార్యక్రమాలను ఉన్నతి ప్రారంభించిందన్నారు. దాదాపు 70 మందికి పైగా యువతకు శిక్షణ ఇచ్చి వారికి ఉపాధిని కల్పించడంలో సహాయపడిందన్నారు. వృత్తి శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన ప్రతి వ్యక్తికి 35వ రోజు శిక్షణ నాటికి ఉద్యోగం లభిస్తుందనే భరోసా అందించబడుతుందన్నారు.

వైసిపిలో దళితులకు సముచిత స్థానం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వైసిపిలోనే దళితులకు సముచిత స్థానం ఉంటుందని వైసిపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. మంగళవారం శంఖవరం మండలానికి చెందిన వైసిపికి చెందిన పలువురు దళిత నాయకులు కిర్లంపూడిలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని అన్నారు.

దేవస్థానం పాలకవర్గం ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - తాళ్లరేవు



ప్రమాణం చేస్తున్న నూతన పాలకవర్గం

మండలంలోని చొల్లంగిలో అభయ ఆంజనేయస్వామి ఆలయం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కట్టా త్రిమూర్తులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీపాదం లోవలక్ష్మి, గండికోట లక్ష్మి, గురజా హేమలత, కట్టా దుర్గభవాని, దుళ్ల పూర్ణశేఖర్, రెడ్డి శ్రీనుబాబు, మేడపాటి దేవానందం, స్వర్ణ వివి.సింహాద్రి, కొప్పిశెట్టి సూరిబాబు, గండికోట సుదర్శన్‌రావు పాలకవర్గ సభ్యులుగా ఇఒ సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఛైర్మన్‌గా స్వర్ణ వివి.సింహాద్రి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ సుబ్బరాజు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ధూళిపూడి వెంకటరమణ, నాయకులు గుత్తుల సాయి, టేకుమూడి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

వికలాంగ బాలల తల్లిదండ్రులు ప్రతి మంగళవారం భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ విఆర్‌కె.చౌదరి సూచించారు. మంగళవారం స్థానిక భవిత కేంద్రాన్ని ఆయన సందర్శించి ఫిజియోథెరపీ కార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఫిజియోథెరపీ' వల్ల వికలాంగ బాలల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోందన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ పాఠశాల హెచ్‌ఎం కె.పద్మశ్రీ, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ అపర్ణ, భవిత సిబ్బంది బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనందరావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పార్సిల్ కార్యాలయాల్లో తనిఖీ

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేటలోని పలు పార్శిల్ కార్యాలయాలను పోలీసులు మంగళవారం తనిఖీ చేశారు. సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో బాణసంచా, ఇతర పేలుడు పదార్థాలను పార్శిల్ సర్వీసుల ద్వారా రవాణా చేయరాదని సూచించారు. ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

కొప్పుల వెలమ సంఘం కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - గండేపల్లి



కొప్పుల వెలమ సంఘం నూతన కార్యవర్గం

కొప్పుల వెలమ సంక్షేమ సంఘం నూతన కమిటీ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. నియోజవర్గ ఇన్‌ఛార్జ్‌లుగా గుంటపల్లి చంటి, నాళం వీరబాబు, మండల గౌరవ అధ్యక్షునిగా చిటికెల కన్నబాబు, మండల అధ్యక్షునిగా వాసిరెడ్డి రాంబాబుతోపాటు, మరో 13 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు ఆదిరెడ్డి శివప్రసాద్‌నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైల వెంకన్న, రెడ్డి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా కేంద్రాల్లో భద్రతా చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

బాణసంచా విక్రయాలు చేసే దుకాణదారులు ఆయా కేంద్రాల్లో భద్రతా చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు అన్నారు. మంగళవారం బాణసంచా తయారీ, విక్రయదారులతో రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతాపరంగా రక్షణ చర్యలు చేపట్టాలని, తాత్కాలిక బాణసంచా విక్రయదారులు నిర్దేశించిన పరిమాణం కంటే అధికంగా ఉంటే కేసులు తప్పవని అన్నారు. నిబంధనల పాటించని వారు ప్రభుత్వం తీసుకునే క్రిమినల్, సివిల్ చర్యలు బాధ్యత వహించాల్సివుంటుందన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు, సిఐలు, డివిజనల్ ఫైర్ ఆఫీసర్ సుబ్బారావు, మున్సిపల్ ఆఫీసర్ పృథ్వీచరణ్, వాణిజ్య పన్నులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆదిత్యలో ఐదు రోజుల వర్క్‌షాప్ ప్రారంభం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఐదు రోజుల వర్క్‌షాప్ మంగళవారం ప్రారంభం అయింది. కంప్యూటర్ అప్లికేషన్ విభాగం ఆధ్వర్యంలో ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్‌పై ఐదు రోజుల వర్క్‌షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎపి స్టేట్ నైపుణ్య అభివృద్ధి సంస్థ టెక్నికల్ ట్రైనర్ ఎస్.వరప్రసాదరావు, ఆదిత్య డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు పలు విలువైన సూచనలు, ప్రేరణాత్మక సందేశాలు అందజేశారు. ఈ వర్క్ షాప్ ప్రస్తుతం టెక్నాలజీ రంగంలో పెరుగుతున్న అవకాశాలను గురించి, కీలకమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రో.వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎస్.రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, విభాగాధిపతి డాక్టర్ ఎం.వంశీకృష్ణ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపిడిఒలకు ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రంలో ఎంపిడిఒలకు నిర్వహించిన నెలరోజుల శిక్షణ మంగళవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో కేంద్రం ప్రిన్సిపల్ కెవిఎస్‌వి.ప్రసాద్‌రావు మాట్లాడుతూ మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులను సమన్వయం చేయడం ద్వారా మంచి ఎంపిడిఒలుగా గుర్తింపు పొందవచ్చునని అన్నారు. అన్ని స్థాయిల్లో నైపుణ్యాలను పెంపొందించి పంచాయతీరాజ్ ప్రతిష్టను పెంచుకోవాలని అన్నారు. అనంతరం శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.రమణ, డి.శ్రీనివాసరావు, ఎస్ఎస్ఎస్.శర్మ పాల్గొన్నారు.

22 నుంచి కార్తీక మాస ఉత్సవాలు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక భీమేశ్వర స్వామి ఆలయంలో అక్టోబర్ 22 నుంచి నవంబర్ 20వ తేదీ వరకూ కార్తీక మాస ఉత్సవాలు నిర్వహించనున్నట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి నీలకంఠం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21వ తేదీ సాయంత్రం కార్తీక మాస ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు.

జగన్‌ను కలిసిన ముదునూరి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ వైసిపి పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిన ముదునూరి ఆయనను కలిశారు.

జి.రాగంపేటకు పురస్కారం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని జి.రాగంపేట పంచాయతీ స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాన్ని అందుకుంది. కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ బుంగా శేఖర్‌బాబు, పంచాయతీ కార్యదర్శి డి.సూర్యనారాయణరెడ్డి, గ్రీన్ అంబాసిడర్ కె.ధనదుర్గ పురస్కారాలను స్వీకరించారు.

ఆరోగ్యమైన సమాజం కోసం కృషి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, చేంజెస్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఐవి, ఎయిడ్స్‌పై ఉన్న అపోహలు, చికిత్స విధానాలను వివరించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

స్థానిక రమణయ్యపేట మోహన్ విద్యాసంస్థల ప్రాంగణంలో వాయు సేన 93వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని లయన్స్ క్లబ్ కాకినాడ ఎలైట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా వాయు సేన మాజీ విశ్రాంతి ఉద్యోగి, సచివాలయ కార్యదర్శి బి.శివకుమార్ మాట్లాడుతూ భారత వైమానిక దళ 93వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాబోయే లయన్స్ గవర్నర్ చిట్నీడి శ్రీనివాస్ మాట్లాడుతూ జగ్గంపేట లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. క్లబ్ అధ్యక్షులు కె.రవీంద్ర నాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎం.విశ్వేశ్వరరావు, దేవత పుత్రరావు, ఎంఎస్ఆర్‌వి.సత్య నారాయణ, మాజీ సర్పంచ్ అడబాల రత్నప్రసాద్, కెపివి.బాలాజీ పాల్గొన్నారు.

సైన్స్ ప్రయోగాలపై శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎసిటి సైన్స్ సెంటర్‌లో మంగళవారం ఆర్‌బి.కొత్తూరు జడ్‌పి హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులు సైన్స్ ప్రయోగాలపై శిక్షణ పొందారు. సైన్స్ సెంటర్ ఇన్‌ఛార్జ్ బుద్దా శ్రీనివాస్ విద్యుత్ పరికరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రయోగాలపై ఎంతో ఆశక్తిని కనబర్చారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించిన శారద విద్యార్థులు

ప్రజాశక్తి - శంఖవరం

డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో కాకినాడలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కూల్ క్రీడా పోటీల్లో శారద విద్యార్థిలు ఉత్తమం గా రాణించారు. టైక్వాండో విభాగంలో అండర్ -14 విభాగంలో టి.అక్షర గోల్డ్ మెడల్, ఎం.రామసత్యసింహాద్రి సిల్వర్ మెడల్స్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. అండర్ 17 విభాగంలో కె.నరేంద్రతేజ గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా కోచ్ కెవి.సత్యనారాయణ, మెడల్స్ సాధించిన విద్యార్థులను విద్యాలయం కరస్పాండెంట్ కృష్ణవర్మ అభినందించారు. జాతీయ స్థాయిలో ఉత్తమంగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, పిఇటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన



కీ॥శే॥ తాళ్ళ సత్యనారాయణ (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, గోపవరం, డో.నెం. 2-145/1 కాపురస్తురాలు తాళ్ళ నాగవేణి, W/o. తాళ్ళ సత్యనారాయణ (లేటు) గారి భార్య ఇచ్చిన పత్రికా ప్రకటన.

నా భర్త **తాళ్ళ సత్యనారాయణ** గారు గోపవరం గ్రామంలో మా ఇంటి వద్ద 05-11-2006 సం॥రంలో మరణించారు. వీరి మరణం గోపవరం గ్రామపంచాయతీ నందు నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: తాళ్ళ నాగవేణి
W/o. సత్యనారాయణ (లేటు)
డో.నెం. 2-145/1, గోపవరం గ్రామం
ఉప్పలగుప్తం మండలం, సెల్: 7416230236

నోటీసు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో, కాకినాడ

I.A. No. 522/2023 and **I.A. No. 445/2024** in **F.D.P. No. 986/2018** **O.S. No. 544/2014**

మధ్యన:
శ్రీమతి నల్ల నరసమ్మ **-పిటీషనరు/వాది**
మరియు
శ్రీమతి నల్ల వెంకటలక్ష్మి, వగైరాలు **-రెస్పాండెంట్లు/ ప్రతివాదులు**

టు:
రెస్పాండెంటు నెం-5: శ్రీమతి యాళ్ళ సూర్యలక్ష్మి, భర్త: సోమరాజు, వయస్సు 48 సం॥లు, హౌస్ వైఫ్, హిందూ, డో.నెం. 8-186, తూరంగిపేట, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ.
రెస్పాండెంటు నెం-6: శ్రీమతి చవటపల్లి మహాలక్ష్మి, భర్త: బాబ్జి, హిందూ, వయస్సు 56 సం॥లు, హౌస్ వైఫ్, డో.నెం. 59-5-6/1, ఫోస్టర్‌పేట, జగన్నాధపురం, కాకినాడ-2.

పై నెంబరు పిటీషనులో మరియు I.A. No. 522/2023, I.A. 445/2024 పిటీషన్లులో 5 మరియు 6 రెస్పాండెంట్లు అయిన మీకు ఎన్నిమార్లు కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను పుచ్చుకొనక త్రిప్పివేయుచున్నారు. పై నెంబరు కేసు **ది. 14-10-2025వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** వాయిదా అయివున్నది. కావున మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వి.వి.కేశవ రమణారావు
అడ్వకేట్, వినుకొండవారి వీధి
కాకినాడ కాకినాడ-533001
తేది:30-9-25 సెల్:9848048497

వేలం ప్రకటన

మహారాజశ్రీ 5వ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, కాకినాడ

E.P. No. 73/2024 in **O.S. No. 271/2020**

మధ్యన:
కంటిపూడి అయ్యన్న ప్రసాద్ **-డిక్రీ హోల్డరు**
మరియు
చవ్వాకుల శ్రీనివాస్ **-జె.డి.ఆర్.**

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి వేలపు యిస్తిహార్ షరతులకు లోబడి **ది. 27-10-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు నందు బహిరంగ వేలం వేయబడును. కావలసినవారు పాడుకొనవచ్చును. ఇతర వివరములకు డి.హెచ్.ఆర్. ప్లీడరు గారి వద్ద గాని, లేక నాజరు గారి ఆఫీసు వద్ద గాని తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, (ప్రస్తుతం కాకినాడ జిల్లా, బిక్కవోలు సబ్ రిజిస్ట్రీలో చేరిన పెదబ్రహ్మదేవం గ్రామం తాలూకు సర్వే నెం. 437/19, పాత డోరు నెం. 8-142, కొత్త డోరు నెం. 8-170, ఆర్.సి.సి. రూఫ్ డాబా ఇంటిలో కొట్టుకు హద్దులు.
తూర్పు: చవ్వాకుల సూర్యనారాయణ గారి ఇల్లు. **దక్షిణం:** రోడ్డు. **పడమర:** పేపకాయల రాముడు గారి ఇల్లు. **ఉత్తరం:** మామిడాల సత్తెయ్య గారి ఇల్లు.
డి.హెచ్.ఆర్. వాల్యూ: రూ.3,00,000/-
అమీనా వాల్యూ: రూ. 3,50,000/-
జె.డి.ఆర్. వాల్యూ: రూ. ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వి.వి.కేశవ రమణారావు
అడ్వకేట్, వినుకొండవారి వీధి
కాకినాడ కాకినాడ-533001
తేది:7-10-25 సెల్:9848048497

CHANGE OF NAME

I, **Kotamsetti Bangari, W/o. Kotamsetti Sai Babu,** Resident of D.No.3-16, Gowda Street, Samisragudem, NIdadavole, E.G. District, Andhra Pradesh-534301, hereby inform that in my **Passport No. X0612478,** my parents names are wrongly mentioned in my passport i.e. father name is **Ramana Selam (Old Name)** instead of **Bullionkanna Pinumalla (New Name)** and mother name is **Narasamma Selam (Old Name)** instead of **Nagamma Pinumalla (New Name).** Therefore, from today onwards, please use the correct name s of my parents names as father name is **Bullionkanna Pinumalla (New Name)** and mother Name is **Nagamma Pinumalla (New Name)** for all further purposes.

వేలం ప్రకటన

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
ఇ.పి. నెం. 33/2023
ఓ.యస్. నెం. 750/2011

Between:
Gangisetti Vijaya Veera Venkata Surya Satyanarayana @ Chantibabu, S/o. late Veerraju, Hindu, aged 58 years, Cultivation, Palacherla Village, Rajanagaram Mandal, E.G.Dt., ***...DHr***
AND
1. Eeda @ Veedhi Kanaka Durga Prasad (died)
2. Veedhi Visalakshi, W/o. late Kanaka Durga Prasad, Hindu, aged 54 years, House wife, D.No. 23-14-4/1B, Subhash Nagar, 42nd Ward, Lalitha Nagar, Ward No.12, Rajahmundry.
3. Veedhi Sudhakar, S/o. late Kanaka Durga Prasad, Hindu, aged 34 years, D.No. 23-14-4/1B, Subhash Nagar, 42nd Ward, Laliths Nagar, Ward No.12, Rajahmundry.
4. Veedhi Jitendra, S/o. late Kanaka Durga Prasad, Hindu, aged 32 years, D.No. 23-14-4/1B, Subhash Nagar, 42 nd Ward, Lalitha Nagar, Ward No. 12, Rajahmundry. ***...JDrs***

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్స్ తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో **ది. 24-10-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసినవారు వచ్చి పాడుకొనవచ్చును. పాట షరతులు కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వేలం కాబడు ఆస్తి వివరములు:
East Godavari District, Rajanagaram Sub Registrar, Rajanagaram Mandalam, Velugubanda Panchayat Board, Velugubanda Vilage, Zerioty land in R.S. No. 313 in full extent of Ac. 16.22 cents on the Northern side an extent of Ac. 2.00 cents on the Western side of extent of Ac. 1.00 cents on the Northern side an extent of Ac. 0.30 cents of land bounded by:
EAST: Chagalnadu Canal. **SOUTH:** Land sold to V.Aimutyala Rao. **WEST:** Land belonging to Pragada Lakshmi. **NORTH:** Land belonging to Peddisetty Narayana Rao.
Within the above boundaries an extent of Ac. 0.45 cents of land with all its easementary rights etc.,

DHR విలువ : రూ. 18,00,000/-
అమీనా విలువ : రూ. 18,00,000/-
మార్కెట్ విలువ: రూ. 18,00,000/-
JDr విలువ : ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
బి.శ్రీనివాస్, అడ్వకేట్
డో.నెం. 89-17-31/21
రాజమండ్రి చైతన్యనగర్, మోరంపూడి
ది.06-10-2025 రాజమండ్రి
సెల్: 9701332960

IN THE COURT OF THE IIIrd ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, KAKINADA

OS 105 /2025

Between:
Janachaitanya Housing (P) Limited represented by its authorized agent Buddharaju Treimurthula Venkatapathi Raju, s/o Late Suryanarayana raju,aged 59 years, Divisional Branch manager, Janachaitanya Housing (P) Limited, Kakinada Branch,Near Subhaniketan High school, Ramanayya peta, Kakinada Rural mandal ***...Plaintiff***
AND
Bandi Satyanarayanamma ***...Defendant***

PUBLIC NOTICE ISSUED BY THE PLAINTIFF UNDER ORDER I RULE 8 (2) OF THE CODE OF CIVIL PROCEDURE, 1908

Take notice that the above suit has been instituted by the plaintiff against the defendant for declaration of the title of the plaintiff and its purchasers are the absolute owners of Plaint "C" schedule property consequently direct the defendant to vacate and deliver vacant possession of the same to the plaintiff within the time fixed by the honorable court after demolishing the constructions made therein and in case, if the defendant failed to deliver vacant possession of the plaint" C" schedule property after demolishing the constructions made therein to the plaintiff within the time stipulated by the Honorable Court, to permit the plaintiff to get the vacant possession of the plaint "C" schedule property after demolishing the constructions made therein by due process of law and for other reliefs in a representative capacity for itself and also on behalf of its purchasers, who purchased the plots from the plaintiff's company in respect of the plot numbers specifically mentioned in the plaint" C" schedule in LP No 75/2002 of Sai Venket Venture floated by the plaintiffs Company and also all the persons similarly interested in plaint "C" schedule property which is more particularly described in the schedule annexed to this notice.

The honorable court was pleased to order notice by its order dated 15 9-2025 in IA 1573 /2025 in OS 105 /2025 granted permission under Order 1 Rule 8 CPC to plaintiff to sue in representative capacity for itself and also on behalf of all such persons who purchased the plots shown in notice "C" schedule property from plaintiff's company having the same interest in the subject matter of the suit.

Any person who has a similar interest in the subject matter of the suit and who wishes to be made a party to the proceedings may apply to the court on or before 27-10-2025 from the date of publication of this notice.

This notice is Issued as per the direction of the Honorable IIIrd Additional District Court, Kakinada by its Order dated 15 -9-2025 In IA 1573/2025 in OS 105 /2025.

Plaint Schedule filed by the Plaintiff
Plaint A schedule property

East Godavari district present Kakinada District,Kakinada Sub registrar, present Sarpavaram Sub registrar, Ramanayya peta Gram Panchayat, Ramanayyapeta village,RS No 259/2, 0.95 cents in total extent of ac 16.47 cents within the following boundaries.

EAST: Land Of Gompa Narayanamurthy. **SOUTH:** Pakkurthi Gangaraju and others. **WEST:** Gubbala Appalanarasamma and Gompa Narayana murthy land. **NORTH:** Dinavahi Perraju land.

An extent of 0.95 cents =16.47 hectors of land within the above boundaries with all easement rights etc.,

Plaint B schedule property

East Godavari district, present Kakinada District, previously Kakinada Sub registrar and now Sarpavaram Sub registrar, Kakinada rural mandal, Ramanayyapeta village, RS No 259/2 an extent 968 square yards or 0.20 cents vacant site covered by advocate commissioners plan plot no 1,2,9,10,11,and 12 of Item no 1 attached to the partition final decree within the following boundaries.

EAST: Land Of others. **SOUTH:** site covered by plot no 3, 8, 13 covered by advocate commissioners plan. **WEST:** land of others. **NORTH:** Land of others.

An extent of 968 square yards or 0.20 cents of vacant land within the above boundaries with all easement rights etc.,

Plaint 'C' schedule property

East Godavari district, present Kakinada District, previously Kakinada Sub AUFregistrar and now Sarpavaram Sub registrar, Kakinada rural mandal, Ramanayyapeta village, RS No 259/2 an extent 968 square yards or 0.20 cents vacant site with a shed shown in the rough plan attached to plaint consists of the following plot numbers with extent of which was shown as ABCD in the said plan and the same consists of the following plots and its extent .Plot bearing no 1345 part 20.50 square yards, Plot bearing no 1346 part 15.30 square yards, Plot bearing no 1356 part 15.20 square yards, Plot bearing no 1357 part 180 square yards, Plot bearing no 1358 part 209 square yards, Plot bearing no 1359 part 160 square yards, Plot bearing no 1360 part 60.10 square yards, Plot bearing no 1361 part 10.20 square yards, Plot bearing no 1378 part 32.20 square yards, Plot bearing no 1395 part 22.20 square yards and 33 feet road an extent of 243.30 square yards making a total of 968 square yards = Ac 0.20 cents of vacant site in the approved lay out bearing no LP 75/2001 obtained by plaintiff's Company from DTCP, Hyderabad in Sai Venkat venture with in the following boundaries.

EAST: part of plot no 1395 and 33 feet road of LP 75/2001. **SOUTH:** plot no 1378 part,1395 part and 33 feet road of LP 75/2001. **WEST:** plot 1345 part,1357 part and 1356 part of LP 75/2001. **NORTH:** plot no 1345 part,1359 part,1360 part and 1361 part of LP 75/2001.

An extent of 968 square yards or 0.20 cents of vacant land within the above boundaries with all easement rights etc

BHADRIRAJU SUBBARAO
Dt:07-10-2025 Advocate, Kakinada
Kakinada Cell: 9390209021

మహారాజశ్రీ గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), ప్రత్తిపాడు

O.S. No. 272/2023

Between:
చామర్తి దుర్గాప్రసాద్ -పిటీషనరు/వాది
AND
షేక్ మెహబూబ్ -రెస్పాండెంట్/ ప్రతివాది

ప్రకటన

పై నెంబరు కేసును పై కోర్టులో వాది/పిటీషనరు, రెస్పాండెంట్/ ప్రతివాదిపై దాఖలు చేసినారు. రెస్పాండెంట్/ ప్రతివాది అయిన షేక్ మెహబూబ్, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ జిల్లాకు శ్రీయుత కోర్టు వారి నుండి ఎన్నిసార్లు నోటీసులు, సమన్లు పంపినా తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నారు. రెస్పాండెంట్/ ప్రతివాది అయిన షేక్ మెహబూబ్ హాజరుపై గౌరవనీయ కోర్టు వారు ది. 09-10-2025వ తేదీ నాటికి వేసినారు. **ది. 09-10-2025వ తేదీన** రెస్పాండెంట్/ ప్రతివాది పై కోర్టులో స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తన ఆక్షేపణలు తెలియజేయవలెనని, అట్లు కాని యెడల పరోక్షమున కేసు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డరుపై)
బొంగుళూరి మధుబాబు
అడ్వకేట్, డో.నెం.8-71
ఆర్.సి.యం.స్కూల్ వీధి, ప్రత్తిపాడు
సెల్: 9849138626

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు యందు

Debtor I.P. No. 23/2025

మధ్య:
ముషిణి రవి రాంప్రసాద్ -పిటీషనరు
మరియు
1. కొప్పల త్రినాధ్ కుమార్ @ జగదీష్
2. చప్పిడి రామకృష్ణ @ కిట్టయ్య
3. రాయుడు సత్తిరాజు
4. బొక్కా నాగరాజు
5. ఏలూరి ప్రవీణ్
6. శిరం శ్రీరామ కనకదుర్గారావు
7. చప్పిడి మురళీకృష్ణ -రెస్పాండెంట్లు

ఈ నెంబరు Debtor I.P. లో పై పిటీషనరు ఇన్సాల్వెంటుగా డిక్లేర్ చేయమని పైన పేర్కొన్న రెస్పాండెంట్లు పై Debtor I.P. ఫైల్ చేసియున్నారు. సదరు పిటీషను ది. 13-10-2025వ తేదీనకు వాయిదా అయియున్నది. కావున ఈ కేసులో ఎవరికైననూ ఎటువంటి ఆక్షేపణలు, క్లెయిమ్‌లు ఉన్న యెడల **ది. 13-10-2025వ తేదీ ఉదయం 10.30 గం॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మనవి చేసుకొనవలెను. లేని యెడల సదరు పిటీషనులో శ్రీ కోర్టు వారు తదుపరి చర్యలకు ఆర్డరు వేయుదురు అనియు పేర్కొనడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)
అమలాపురం **కె.వి.వి.శ్రీనివాసరావు**
07-10-2025 అడ్వకేటు, అమలాపురం

నోటీసు

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఇ.ఎ. నెం.86/2025 ఇన్ ఇ.ఎ. నెం. 76/2019 ఇన్ ఇ.ఎ. నెం. 92/2017
ఈ.పి. నెం.49/2023 ఇన్ ఓ.యస్.నెం. 264/2010

బిట్వీన్:
Lanka Koteswara Rao (died) and others ..... పిటీషనర్స్ / 3rd JDR
ఎదిరి
Gali Sarada and others .... రెస్పాండెంట్స్/ DHRs

To,
Respondent 2 / JDR 2 :
Kanneganti Durganand, S/o Late Gopi chand, D.No. 16-23-65/2, Pallam Raju Street, Kakinada.
Respondent 3/ JDR 3 :
Manthena Satyanarayana Raju, S/o Bheema Raju, D/No. 8-23, Tunangi Villae, Kakinada Rural Mandal, Kakinada.

పై నెంబరు దావాలో EA 86/2025 పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను నోటీసులు పంపించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 22-10-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషనును మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేదీ : 22-10-2025
ఎం.శ్రీనాథ్‌రెడ్డి,
పిటీషనర్/వాది తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 98854 61238